# శ్రీమదాంధ్ర భాగవతం

## ప్రవచనం

## బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు


గ్రంథీకరణ

**శ్రీ పురిఘళ్ల సత్యానంద శర్మ**

**శ్రీమతి పి. భాస్కరం** M.A.

**డా. పి. శ్రీ సత్యశ్రీనివాసన్** M.S. (U.S.A.)

**డా. పి. శ్రీఫణి సీతారామన్** M.D. (U.S.A.)



ఎమెస్కో

## విషయసూచిక

**ప్రథమ స్కంధము** **1-126**

శ్రీ పోతన భాగవత రచన .... 1

నారదుని పూర్వజన్మ వృత్తాంతము .... 24

భగవంతుని అవతారములు .... 33

అశ్వత్థామ పరాభవము .... 41

పరీక్షిత్తు జననం - కుంతీదేవి ప్రార్థన .... 49

భీష్ముని చరిత్ర .... 66

విదురుని ఆగమనము .... 95

ధృతరాష్ట్రుని వానప్రస్థము .... 96

పరీక్షిత్తు - కలి - ధర్మదేవత .... 104

**ద్వితీయ స్కంధము** **127-134**

పరీక్షిత్తుకు శుకమహర్షి బోధ .... 127

**తృతీయ స్కంధము** **135-178**

బ్రహ్మోత్పత్తి - స్వాయంభువమనువు .... 135

దితి - కశ్యపుడు .... 139

జయవిజయులకు సనకసనందనాదుల శాపము .... 144

యజ్ఞవరాహమూర్తి .... 148

కర్దముడు - కపిలుడు .... 151

**చతుర్థ స్కంధము** **179-264**

దక్షయజ్ఞం .... 179

ధ్రువోపాఖ్యానము .... 207

పృథుచరిత్ర .... 233

పురంజనోపాఖ్యానము .... 255

**పంచమ స్కంధము** **265-292**

ప్రియవ్రతుని చరిత్ర .... 265

భరతుని చరిత్ర .... 284

**షష్ఠ స్కంధము** **293–354**

అజామీళోపాఖ్యానము .... 293

వృత్రాసుర వృత్తాంతము .... 318

చిత్రకేతూపాఖ్యానము .... 342

**సప్తమ స్కంధము** **355–384**

ప్రహ్లాదోపాఖ్యానము .... 355

**అష్టమ స్కంధము** **385–498**

గజేంద్రమోక్షము .... 385

క్షీరసాగరమథనము .... 411

వామనావతారము .... 473

**నవమ స్కంధము** **499–522**

అంబరీషోపాఖ్యానము .... 499

శ్రీరామచరిత్ర .... 521

**దశమ స్కంధము – పూర్వభాగము** **523–718**

శ్రీకృష్ణజననము .... 523

పూతన సంహారము .... 550

శకటాసుర సంహారము .... 565

తృణావర్తోపాఖ్యానము .... 570

శ్రీకృష్ణ బలరాముల బాల్యలీలలు .... 577

ఉలూఖల బంధనము .... 597

యమళార్జున భంజనము .... 602

వత్సాసుర వధ .... 612

బకాసుర వధ .... 614

అఘాసుర వధ .... 619

బ్రహ్మగోవత్సములును, గోపబాలకులను నంతర్ధానంబుచేయుట .... 623

ధేనుకాసుర వధ .... 633


కాళియమర్దనము .... 637

ప్రలంబాసుర వధ .... 645

గోపికావస్త్రాపహరణము .... 648

శ్రీకృష్ణుడు గోవర్ధనపర్వతము నెత్తుట .... 661

| | | |
|---|---|---|
| శ్రీకృష్ణుని రాసలీల | .... | 671 |
| అక్రూరుడు బృందావనమునకు ఏతెంచుట | .... | 684 |
| జరాసంధుడు – కాలయవనుడు – ముచుకుందుడు | .... | 697 |
| రుక్మిణీకల్యాణము | .... | 700 |
| **దశమ స్కంధము (ఉత్తర భాగం)** | | **719–834** |
| ప్రద్యుమ్నకుమార చరిత్ర | .... | 719 |
| స్యమంతకమణి ఉపాఖ్యానము | .... | 731 |
| శ్రీకృష్ణుని అష్టభార్యలు | .... | 746 |
| నరకాసుర వధ | .... | 750 |
| శ్రీకృష్ణుడు రుక్మిణీదేవితో విరసోక్తులాట | .... | 765 |
| బలరాముడు రుక్మిని చంపుట | .... | 772 |
| ఉషాపరిణయము | .... | 775 |
| నృగమహారాజు చరిత్రము | .... | 784 |
| పౌండ్రకవాసుదేవుడు | .... | 789 |
| శ్రీకృష్ణుని మహిమ నారదుండరయుట | .... | 792 |
| భీముడు జరాసంధుని వధించుట | .... | 796 |
| ధర్మజుని రాజసూయ యాగము | .... | 799 |
| శ్రీకృష్ణుడు సాళ్వుని, దంతవక్త్రుని చంపుట | .... | 803 |
| కుచేలోపాఖ్యానము | .... | 804 |
| బలరాముడు హస్తినాపురమును గంగలో త్రోయబూనుట | .... | 816 |
| బలరాముడు తీర్థయాత్రకు జనుట | .... | 821 |
| వృకాసురుడు విష్ణుమాయచే మడియుట | .... | 826 |
| శ్రీకృష్ణుడు మృతులయిన విప్రసుతులను తెచ్చుట | .... | 828 |
| **ఏకాదశ స్కంధము** | | **835–846** |
| బ్రహ్మాదిదేవతలు శ్రీకృష్ణుని వైకుంఠమునకు పిలువ వచ్చుట | .... | 835 |
| విశ్వామిత్ర నారదాది మహర్షులు శ్రీకృష్ణుని సందర్శనముకు వచ్చుట | .... | 836 |
| ఋషుల శాపము | .... | 838 |
| కృష్ణుడు – ఉద్ధవుడు | .... | 840 |
| యాదవులు అంతమొందుట | .... | 844 |
| ఫలశ్రుతి | .... | 845 |



# శ్రీమహా భాగవతము

# ప్రథమ స్కంధము

## 01. శ్రీ పోతన భాగవత రచన

వ్యాసభగవానుడు ఈ దేశమునకు చేసిన సేవ సామాన్యమయినది కాదు. ఆయన మహోత్కృష్టమయిన సేవ చేశారు. చేసి అంతటితో ఊరుకోలేదు. అల్పాయుర్దాయం కలిగి అనారోగ్యంతో ఉంటూ బుద్ధి ఎప్పుడూ కూడ అర్థకామములయందు మాత్రమే తగిలి ఉండే సామాన్య జనులు కలియుగంలో వేదములను నాలుగింటిని చదవడం దుస్సాధ్యమనే బుద్ధిచేత వ్యాసభగవానుడు వేదరాశిని నాలుగుగా విభాగం చేశారు. ఆయన వేదరాశినంతటిని ఋగ్వేదము యజుర్వేదము సామవేదము అధర్వణవేదము అని నాలుగు భాగములుగా విభాగం చేశారు.

వేదంలో పూర్వభాగం అంతా మనం ఆచరించవలసిన విధివిధానములను గురించి, మనం ఆచరించిన విధివిధానములవలన మనం పొందే ఇహలౌకిక పారలౌకిక సౌఖ్యములనుగూర్చి వివరిస్తుంది. ఉత్తరభాగం అంతా కూడా మళ్లీ మనం ఒక అమ్మకడుపులో ప్రవేశించవలసిన అవసరంలేకుండ ఇదే తుట్టతుద జన్మ చేసుకోవడం కోసమని ఏ జ్ఞాన సముపార్జన చేయడం చేత మనకు కైవల్యం లభిస్తుందో దానినిగురించి తెలియజేస్తుంది. 'జ్ఞానాత్ కేవల కైవల్యం' జ్ఞానంచేత మాత్రమే కైవల్యం లభిస్తుంది.

పునరావృత్తిరహిత శాశ్వత శివసాయుజ్యసిద్ధి కొఱకు ఏ జ్ఞానమును మనం పొందాలో అటువంటి జ్ఞానమును వేదము ఉత్తరభాగం ప్రతిపాదన చేస్తుంది. ఆయన తన శిష్యుడయిన జైమినిచేత వేదమునకు పూర్వభాగమయిన కర్మకు సంబంధించిన, విషయములన్నిటికి వ్యాఖ్యానం చేయించారు. దానిని 'పూర్వమీమాంస' అంటారు. ఉత్తరభాగమంతా జ్ఞానమునకు సంబంధించినది. వ్యాసమహర్షియే స్వయంగా బ్రహ్మసూత్రములను రచించారు. ఈ బ్రహ్మసూత్రములనే 'ఉత్తరమీమాంస' అని కూడ అంటారు. మరల ఆయన పదునెనిమిది పురాణములను రచించారు. పురాణములను రచించడం అంటే తేలికయైన పనికాదు.

**'సర్గశ్చ ప్రతిసర్గశ్చ వంశో మన్వంతరాణి చ**
**వంశానుచరితంచైవ పురాణం పంచలక్షణమ్'**

పురాణమునకు ఐదు లక్షణములు ఉండాలి. సర్గ, ప్రతిసర్గ అని విభాగం ఉండాలి. గొప్పగొప్ప వంశములను గురించి ప్రస్తావన చెయ్యాలి. అనేక మన్వంతరములలో జరిగిన విశేషములను చెప్పాలి. అది భగవత్సంబంధంగా దానిని ప్రతిపాదన చెయ్యకలిగిన శక్తి ఉండాలి. అటువంటి వాడు తప్ప పురాణమును చెప్పలేడు. అటువంటి పురాణములను రచించిన మహానుభావుడు వేదవ్యాసుడు. మనకి జ్ఞాపకం ఉండడం కోసమని తేలిక సూత్రము నొక దానిని పెద్దలు ప్రతిపాదించారు.

'మ' ద్వయం 'భ' ద్వయంచైవ 'బ్ర' త్రయం 'వ' చతుష్టయం
'అ' 'నా' 'ప' 'లిం' 'గ' 'కూ' 'స్కా' ని పురాణాని పృథక్ పృథక్. (దేవీ భాగవతము 1-3-21)

మద్వయం - 'మ' కారంతో రెండు పురాణములు ప్రారంభమవుతాయి. అందులో ఒకటి మార్కండేయ పురాణము, రెండవది మత్స్యపురాణము.

భద్వయం - 'భ' తో రెండు పురాణములు ప్రారంభమవుతాయి. అవి భాగవత పురాణము, భవిష్య పురాణము.

బ్రత్రయం - 'బ్ర' తో మూడు పురాణములు ప్రారంభమవుతాయి. అవి బ్రహ్మపురాణము, బ్రహ్మాండ పురాణము, బ్రహ్మవైవర్త పురాణము.

వచతుష్టయం - 'వ' కారంతో తో నాలుగు పురాణములు ప్రారంభమవుతాయి. అవి వరాహపురాణము, విష్ణుపురాణము, వామనపురాణము, వాయుపురాణము.

అనాపలింగకూస్కాని - అన్నప్పుడు ఒక్కొక్క అక్షరమునకు ఒక్కొక్క పురాణం వస్తుంది.

అ - అగ్నిపురాణము, నా - నారదపురాణము, ప - పద్మపురాణము

లిం - లింగపురాణము, గ - గరుడపురాణము, కూ - కూర్మపురాణము, స్కా- స్కాందపురాణము

వ్యాస భగవానులు వేదములను విభాగం చేసినప్పుడు ఒక్కొక్క వేదమును ఒక్కొక్క శిష్యుడికి అప్పచెప్పారు. వ్యాసుడు చేసిన సేవ అంతా ఇంతా కాదు.